ప్రజాశక్తి

బుధవారం 7 ఆగస్టు 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి..

(మొదటిపేజీ తరువాయి)

అవసరమైన మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలన్నారు. వర్షం పడినా ఈ వేడుకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సమన్వయ సమావేశాలతో సన్నద్ధం

తుపానులు, ఎలాంటి ప్రకతి విపత్తులు ఎదురైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన చర్యలపై ఇప్పటి నుంచే దష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని తుపాను షెల్టర్ల స్థితిగతులపై ఈ సందర్భంగా ఆమె ఆరాతీసి మరమ్మతులకు అవసరమైన అంచనాలను రూపొందించాలన్నారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, డిఇఒ డి.సుభద్ర, డిఆర్‌డిఎ పీడీ టి.వసుంధర, జడ్పీ సిఇఒ కె.మాధురి, డ్వామా పీడీ బి.అర్జునరావు, డిఎస్ఒ ఎ.ఉదయ భాస్కర్, డిటిసి ఆర్.సుశీల, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'చుండూరు' కేసులో బాధితులకు న్యాయం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా రక్త క్షేత్రం వద్ద స్మృతి వనం ఏర్పాటు చేయటం కోసం అందరూ సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జాలాది మోజెస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మేళం భాగ్యారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కష్ణమోహన్, నాయకులు బి.అగస్టిన్, శ్రీమన్నారాయణ, దళిత నాయకులు చారువాక, రోజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల సమస్యలు పరిష్కరిస్తా : ఉగ్ర

ప్రజాశక్తి -కనిగిరి

క్రీడాకారుల సమస్యల పరిష్కారాన్ని కషి చేస్తానని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేను ఆయన నివాసం గృహంలో హాకీ క్రీడాకారిణులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా వారు తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని కోరారు. వసతి గహంలో మౌలిక వసతులు కొరవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మంచి క్రీడాకారిణులుగా రాణిస్తున్న మీకు వసతులు కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీ కాశీ విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారిణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రమాద వశాత్తు జారీ చెరువులో పడిన ఘటనలో ఓ వృద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన టంగుటూరు గ్రామంలోని ఊర చెరువులో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో కాకి అంజయ్య (60) అనే వృద్ధుడు మృతిచెందాడు. పోలీసులు కథనం ప్రకారం... టంగుటూరు వాణీనగర్‌కు చెందిన అంజయ్య కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజులాగే సోమవారం పనులకు వెళ్లి సాయంత్రం సమయంలో ఇంటికి వచ్చాడు. అనంతరం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అర్ధరాత్రి సమయం వరకూ ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు అంజయ్య ఆచూకీ కోసం గాలించారు. ఆచూకీ లభ్యం కాలేదు. చెరువు కట్టపై మంగళవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన స్థానికులకు చెరువులో మృతదేహం కనిపించింది. దీంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చెరువులోని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు అంజయ్యగా స్థానికులు గుర్తించారు. ప్రమాద వశాత్తు జారీ చెరువులో పడిపోవడంతో అంజయ్య మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు బావిస్తున్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి పొందూరు గ్రామ రైతులు 867 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 816 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 51 బేళ్లను తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.358, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.309-75 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

PASSPORT LOST

I, KARASALA ANITHA D/o.KARASALA RAVEENDRA BABU aged about 38 Years, R/o.7-334/7, Sivaji Nagar,Vijayas Ankammathalli Apartment, Mangamur Road, ongole, Prakasam District, Andhra Pradesh. I have lost my passport while i was traveling from my house to Railway Station ongole by motor cycle **PASSPORT NO.G8167785** which was issued on **09-04-2008** at Hyderabad.

The said above Passport was lost on 21-07-2024 Near Railway Station.

If found Please call : 8106997254.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 11/2017

బేతంశెట్టికాశమ్మ @ పెదకాశమ్మ & అదర్స్ ....వాదులు

వర్సెస్

బేతంశెట్టి చిన్న గురవయ్య & అదర్స్ ....ప్రతివాదులు

To:

D5: అంకుల గురవమ్మ, భర్త వెంకట నర్సయ్య, R/o. బేస్తవారిపేట పోస్ట్, మండలం, ప్రకాశం జిల్లా.

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారీ నిమిత్తము శ్రీ కోర్టు వారు **తే.27-08-2024** న ఉదయం గం॥10-30 నిముషములకు, పై కోర్టులో స్వయంగా గాని, లేక ఏజెంటు ద్వారా హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షము తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 27-08-2024

ఇట్లు

స్థలం: దరిశి **శ్రీ జి.టి. శివశర్మ,**

వాది తరుపు అడ్వకేట్,

తేది: 06-08-2024 దరిశి, ప్రకాశం జిల్లా.

తహశీల్దారుగా ఉష

పిసిపల్లి : పిసిపల్లి తహశీల్దారుగా సిహెచ్. ఉష మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ తహశీల్దారు ఎం.శ్రీనివాసులు, విఆర్‌ఒలు ,సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది తహశీల్దారును కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE

I.P.NO. 2/2004

Between:
Sekhar Traders, Pamidivaripalem Rep. by its Proprietor
Komarneni Somsekhar Rao ....Petitioner..

V/s

1. The Manaing Director, M/8.N.A.C.L.Industries Limited Hyderabad and others ..Respondents.

ఈ నెంబరు పిటీషన్‌లో పిటీషనరు వ్యాపారం చేసి నష్టపోయివున్నారు. అందువలన ఐ.పి. (దివాలా పిటీషను) దాఖలు చేసుకొని యున్నారు. పిటీషనరుకు ఇంకా ఎవరైనా అప్పు ఇచ్చి యున్నయెడల శ్రీ కోర్టువారి యెదుట ఉదయం గం. 10-30లకు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని ది.8-8-2024వ తేదిన కోర్టుకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల పిటీషనరు కోరిన విధముగా తీర్మానించ బడును.

వాయిదా తేదీ:8-08-2024.

డి.ఫిలిప్,
పిటీషనరు తరపు న్యాయవాది,
అడ్వకేట్, బాపట్ల,

ప్రకటన

బాపట్ల జిల్లా, జె.పంగులూరు మండలం, కల్లంవారిపాలెం కాపురస్తుడు, పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి, అనువారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

నా క్లయింటు అయిన పల్లెర్ల శ్రీనివాసరెడ్డి మరియు అతని కుమారుడు సుబ్బారెడ్డి తో కలసి తేది 18-07-2024న బ్యాంకు పని మీద కల్లంవారిపాలెం నుండి పంగులూరు గ్రామం వెళ్ళుచుండగా వారికి సంబందించిన ఇంటి ఆస్తి తాలుకు దస్తావేజులు ఉన్న బ్యాగ్గు పోయినది. సదరు బ్యాగులో నెంబర్లు 519/1986, మరియు 520/1986, SRO ఇంకొల్లు దస్తావేజులు ఉన్నవి. సదరు దస్తావేజులు ఎవ్వరికైనా దొరికినయడల సదరు పల్లెర్ల శ్రీనివాసరెడ్డి గారికి గాని, మా అడ్వకేట్ ఆఫీస్ లో గాని, అందజేయ వలసినది గా కోరుచున్నాము. సదరు దస్తావేజులు ఎవ్వరికైనా దొరికినచో,వారు సదరు దస్తావేజులుతో ఎలాంటి లావాదేవీలు జరిపినను అట్టి లావాదేవీలు మా క్లయింటు పై బద్ధపరసజాలవని యావన్మందికి తెలియజేయడమైనది. మరియు మా క్లయింటు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు భాద్యులగుదురు.

అద్దంకి ఇట్లు

తేది : 06-08-2024 **నాదెండ్ల హరిబాబు**
అడ్వకేట్, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్డీ గారి కోర్టులో

O.S.No. 105/2015

కోటగిరి అఖిలాండం మరియు ఇతరులు.... వాదలు

Vs

1.బొనిగలసూర్యప్రకాశరావు & ఇతరులు ...ప్రతివాదులు

ప్రకటన

టు:

15వ ప్రతివాది,

దుగ్గినేని వెంకట్రావు S/o సోమయ్య, రావివారిపాలెం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా లో మీకు ఎన్నిసార్లు దావా సమనులు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్న ందువలన మీకు పై దావా లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావాను తేది : 09-09-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరయి పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై దావా ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియ జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
బి.యస్.సి., బి.యల్
వాది తరుపు న్యాయవాది
Cell No : 9848180604

CHANGE OF NAME

I, **PATAN BOBBY,**(Old Name), S/o. Liyakath Alikhan (Guardian), Residence at 7-280, Sujatha Nagar 1st Lane, Balaji Nilayam, Ongole-523002, Prakasam District, Andhra Pradesh

I have changed my name from

PATAN BOBBY to DODDA BOBBY

(New name) S/o.Shabuddin (Biological Father)

Here after my name is known as **DODDA BOBBY,** as per affidavit dated **05/08/2024** before Public Notary, Ongole.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No.105/2015

కోటగిరి అఖిలాండం మరియు ఇతరులు ..వాదులు

Vs.

1. బొనిగల సూర్యప్రకాశరావు & ఇతరులు ..... ప్రతివాదులు

ప్రకటన.

టు:

10వ ప్రతివాది.

కొల్లి వెంకటరమణ S/o లేట్ కోటయ్య, R/o D.No-33-180/1. Opp: గోరంట్ల గెస్ట్ హౌస్, రామ్‌నగర్, అద్దంకి టౌన్-523 201, బాపట్ల జిల్లా

పై నంబరు దావా లో మీకు ఎన్నిసార్లు దావా సమనులు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై దావా లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావా ను తేది : 09-09-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయం గం. 10-30ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గాని వకీలు ద్వారాగాని హాజరయి పై పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై దావా ను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడ మయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
బి.యస్.సి., బి.యల్
వాది తరుపు న్యాయవాది
Cell No : 9848180604

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 629/2019

కర్నాటి లక్ష్మి ..వాది

వర్సస్

నాగిరెడ్డి గోవిందరెడ్డి ..ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

నాగిరెడ్డి గోవిందరెడ్డి తండ్రి బాలిరెడ్డి, **R/o** మెయిన్ రోడ్, పోలీస్ స్టేషన్ ఎదురుగా, కందులాపురం గ్రామం మరియు పోస్టు, కంభం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరి నీపై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 09-08-2024వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా గానీ, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ 06-08-2023 ఇట్లు

శ్రీ భూతపాటి ఐజక్,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No.04/2021

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానము, శింగరకొండ,అద్దంకి మండలం, రి.ట్రై. కార్యనిర్వహణాధికారి .... వాది

Vs.

తన్నీరు వెంకట రమణ ...... ప్రతివాది

ప్రకటన.

To:

ప్రతివాది

తన్నీరు వెంకట రమణ W/o జనార్ధన్, ముక్తి నూతలపాడు గ్రామము. ఒంగోలు రూరల్ మండలము, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావా లో మీకు ఎన్నిసార్లు దావా సమనులు / నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై దావా నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావా ను తేది. 19-09-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారా గాని హాజరయి పై దావా లో మీ ఆక్షేపణలను తెలియ జేయవలెను. లేని ఏడల పై దావా ను మీ పరోక్ష మందు తీర్మానించదరని తెలియజేయడ మయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
బి.యస్.సి.,బి.యల్.,
వాది తరుపు న్యాయవాది

కోర్టు వారి నోటీసులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అద్దంకి వారి కోర్టులో

E.P NO: 84/2007

IN

O.S NO: 33/2006

బిట్వీన్ :

మర్రిబోయిన వెంకటేశ్వర్లు, (డైడ్) మరియు ఇతరులు ..... వాదులు / డి.హెచ్.ఆర్లు

మరియు

దేవరకొండ హనుమయ్య మరియు ఇతరులు .... ప్రతివాదులు / జె.డి ఆర్లు.

To

జె.డి.ఆర్లు. 7 నుండి 9:

7.పాలపర్తి శేషమ్మ, భర్త పోలయ్య, వంటలకాలని, బస్ స్టాండ్ దగ్గర, ఒంగోలు టౌన్.

8.ఇట్టవోలు కోటేశ్వరమ్మ @ బుల్లెమ్మ భర్త కోటయ్య, అల్లూరు గ్రామం, కోత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా

9.మొగిలి అంజమ్మ, భర్త నారాయణ, వంటలకాలని, బస్టాండ్ దగ్గర, ఒంగోలు టౌన్.

జె.డి.ఆర్లు. 7 నుండి 9 అయిన మీపై డి.హెచ్.ఆర్లు అయిన మర్రిబోయిన వెంకటేశ్వర్లు, (డైడ్) మరియు ఇతరులు అనువారు, మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అద్దంకి వారి కోర్టులో, ఈ.పి.నం. 84 /2007 ఇన్ ఒ.యస్. నం. 33/2006, పిటిషను వేయగా, జె.డి. ఆర్లు. 7 నుండి 9 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారిచేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేది: 20-08-2024 న ఉదయం గం: 10-30 ని.లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోనవల యును. లేని యడల సదరు పిటిషనును మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయదమైనది.

వాయిదా తేది : 20-08-2024

ఇట్లు

అద్దంకి **నాదెండ్ల దశరథ రామయ్య**

తేది: 06-08-2024 డి.హెచ్.ఆర్లు తరపు

అడ్వకేట్, అద్దంకి

బహిరంగ వేలం 8 తేదీకి వాయిదా

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ఎ దర్శి వారిచే సీజ్ చేయబడిన రెండు ద్విచక్రవాహనములు (1.Pulsar Bike bearing no: AP27BF 2408, 2.Honda dream NEO Bike bearing no: AP27BM1191 లను) బహిరంగ వేలం వేయుటకు గాను Enforcement Superintentdent స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విభాగము, ఒంగోలు వారి ఉత్తర్వుల మేరకు ఈరోజు అనగా 06-08-2024న ఉదయం 11.00 గంటలకు జరుగవలసిన వేలము ప్రక్రియను అనివార్య కారణముల వలన వాయిదా వేయడము జరిగింది. తదుపరి వేలము తేదిని సదరు అధికారి వారి అనగా ES గారి ఆదేశములమేరకు ది.08-08-2024న ఉదయం 11.00గంటలకు నిర్ణయించడమైనది. కావున వేలంపాటలో పాల్గొనదలిచినవారు ఈ మార్పును గమనించి సహకరించవలసినదిగా ప్రార్థించుచున్నాము.

ఇట్లు,

బి.సుందర రామయ్య,
Inspector,
SEB Station, Darsi.

ప్రజాశక్తి
బుధవారం 7 ఆగష్టు 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి

'చుండూరు' కేసులో బాధితులకు న్యాయం చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి-చుండూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి.. చుండూరు కేసులో బాధితులకు న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి కోరారు. బాపట్ల జిల్లా, చుండూరు మండలం, చుండూరు గ్రామంలో చనిపోయిన వారి పేరుతో ఉన్న రక్తక్షేత్రం వద్ద సంస్మరణ సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మృతవీరుల సమాధుల వద్ద సిపిఎం, కెవిపిఎస్, దళిత, బహుజన ప్రజా సంఘాలు నాయకులు నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ అనంతరం సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డి.రమాదేవి మాట్లాడుతూ 33 సంవత్సరాల క్రితం పెత్తందారుల దాడిలో చనిపోయిన మృత వీరులకు ఇప్పటికీ న్యాయం జరగపోవడానికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణ మన్నారు. నిందితులకు కఠినమైన శిక్షలు పడకుండా పాలకపక్షాలు పెత్తందారుల వైపు ఉండటం దుర్మార్గమైన విషయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ చూపి.. చుండూరు కేసులో బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రత్యేక పంచాయతీగా ఏర్ప డిన అంబేద్కర్ నగర్ ఆదాయం తక్కువగా ఉన్నందున అభివృద్ధి చెందలేదన్నారు. ప్రభుత్వాలు చొరవ చూపి ప్రత్యేక నిధులు కేటాయించి అంబేద్కర్ నగర్‌ను అభివద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ చుండూరు దళిత మృతవీరుల స్ఫూర్తితో రానున్న రోజుల్లో దళితుల సమస్యలపై అలాగే భారత రాజ్యాంగాన్ని ▶ 2లో

చేనేతలకు భరోసా దక్కేనా.?

- నేతన్నల సమస్యలకు పరిష్కారం లభించేనా.?
- నేడు చేనేతల చెంతకు సిఎం చంద్రబాబు..

చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి సవిత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, చీరాల, వేటపాలెం

చేనేత రంగాన్ని నేతన్నలను ఆదుకునేందు కోసం దశాబ్దాల కాలంగా ప్రభుత్వాలు ఇస్తూ వచ్చిన హామీలు అరకొరగానే అమలుకు నోచుకున్నాయి. సహకార చేనేత రంగం నిర్వీర్యం అయిపోయింది. ప్రధానంగా కరోనా కాలం నుంచి చేనేత అమ్మకాలు మందగించి మాస్టర్ వీవర్లు చేనేత వస్త్రోత్పత్తిని తగ్గించుకుంటూ వస్తున్నారు. ఈ కారణంగా నేతన్నలకు మగ్గంపై పని తగ్గిపోయింది. గతంలో పోల్చి చూస్తే మగ్గానికి దాని అనుబంధ వృత్తుల్లో ఉన్న వారి పనుల్లో సగానికి సగం కోత పడింది. సక్రమంగా చేనేత వృత్తి సాగక రోజువారీ జీవనం కష్టమై.. నేతన్నలు కూలి పనులకు వెళుతున్న పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొనేందుకు నేడు నేతన్నలకు నిలయమైన చీరాలకు వస్తున్నారు.



బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలో ఒక లక్షా 50 వేల మంది వరకు చేనేత, దాని అనుబంధ రంగాలకు చెందినవారు ఉన్నారు. సుమారుగా 15 వేల నేత కుటుంబాలు ఉన్నాయి. జిల్లాల్లో ఉన్న చేనేత సహకార సంఘాలేవీ నేతన్నలకు అండగా ఉండే పరిస్థితి లేకపోయింది. ముడి నూలు, అద్ద కానికి వినియోగించే రంగులు, రసాయనాల ధరలు పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీ కార్మికుల పాలిట శాపంగా మారింది. నూలు రేట్లు, పట్టు రేట్లు విప రీతంగా పెరగడం వల్ల తయారైన చేనేత వస్త్రాలు అమ్ముడుపోవడం మాస్టర్ వీవర్లకు సవాలుగా మారింది. ఒక్క చీరాలలోనే రూ.50 కోట్ల విలువైన చేనేత ఉత్పత్తుల నిల్వ లు ఉండిపోయాయి. దీనికి తోడు పవర్‌లూమ్ ఉత్పత్తులు మార్కెట్లో చేనేత ఉత్పత్తులుగా చెలామణి అవుతున్నాయి. దీనిని నిరోధించ వలసి ఉంది. గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు ఎలాంటి సబ్సిడీలను ఇవ్వలేదు. చేనేత వస్త్ర ఉత్పత్తులను కొనేం దుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

చేనేత రంగంలో 'ఉపాధి'ని అమలు చేయాలి

గత వైసిపి ప్రభుత్వం ▶ 5లో

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి..

- పంద్రాగస్టుకు పకడ్బందీ ఏర్పాట్లు
- ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు చర్యలు
- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరట్

జిల్లా సమగ్రాభివృద్ధికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు, ప్రకతి విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధతపై మంగళవారం ప్రకాశం భవనంలో అన్ని శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమరావతి లో సోమవారం జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ అక్టోబరు రెండో తేదీన రాష్ట్ర విజన్ డాక్యు మెంట్' విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఇదే క్రమంలో జిల్లా అభివద్ధికి అవసరమైన ప్రణాళికలను (జిల్లా విజన్ డాక్యుమెంట్) రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని పరిస్థితులు, స్థానిక ప్రత్యేకతలను పరిగణనలోకి తీసుకుని 2047 సంవత్సరం నాటికి ప్రకాశం జిల్లా సాధించాల్సిన అభివద్ధిని తెలియజేసేలా ఈ ప్రణాళికలు రూపొందించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముందుగా 100 రోజుల ప్రణాళికను, తరువాత ఏడాది ప్రణా ళికను రూపొందించాలని కలెక్టర్ సూచిం చారు. కేవలం విజన్ డాక్యుమెంట్ ప్రణాళిక లను తయారు చేయడంతోనే సరిపోదని, అందుకు తగినట్లుగా అన్ని శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాల్సి ఉండాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, క్షేత్రస్థాయి సిబ్బందికి ఇస్తున్న ఆదేశాలను తనకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయి అధికారుల టూర్ డైరీలను ప్రతి వారం తాను పరిశీలిస్తానని తెలిపారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కెపిఐ)కు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో జిల్లా అధికారులం దరూ క్షేత్రస్థాయిలో శాఖాపరంగా జరుగు తున్న, అములు చేస్తున్న పనులు/పథకాలపై తరచూ సమీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మెరుగైన ఫలితాలు రాబట్టడం కోసం అవసరమైతే క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

పంద్రాగస్టుకు పకడ్బందీ ఏర్పాట్లు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహిం చేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. శక టాలు, స్టాల్స్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్ర మాలు, విఐపి లకు ఆహ్వానం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రసంగ ప్రతుల తయారీపై ఇప్పటి నుంచే దష్టి పెట్టాలన్నారు. పండుగ వాతావరణంలో ఈ వేడుకలు నిర్వహించేలా అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని, వీక్షకులకు తాగునీరు, స్నాక్స్, ▶ 2లో

కనీస పెన్షన్ ఇవ్వాలి

ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డిమాండ్

5లో ▶

భార్యను హత్య చేసి..

- ఆపై భర్త ఆత్మహత్య..
- తన అనారోగ్యానికి ఆమే కారణమని దుశ్చర్య..
- మైనేనివారిపాలెంలో ఘటన

ప్రజాశక్తి-రేపల్లె

తన అనారోగ్యానికి భార్యే కారణమని భావించాడు. ఆమెను కడతేర్చాలని కక్ష పెంచుకున్నాడు. నిద్రిస్తున్న భార్యపై విచక్షణారహితంగా కర్రతో, సుత్తితో దాడి చేసి.. హతమార్చాడు. ఆపై పురుగు మందు సేవించి భర్త కూడా ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మండలంలోని మండలంలోని మైనేనివారిపాలెంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల సమాచారం మేరకు.. రేపల్లె రూరల్ మండలం మైనేనివారిపాలెం గ్రామానికి చెందిన వాకా బాబూరావు(55), భార్య మహాలక్ష్మి (50) గత కొంతకాలంగా మనస్పర్థలతో ఒకే ఇంట్లో వేరువేరుగా ఉంటున్నారు. వీరికి ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు. ముగ్గురూ బతుకుదెరువు రీత్యా తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గత కొంతకాలం క్రితం పక్షవాతానికి గురైన బాబురావు మందులు వాడుతున్నారు. ఆ తర్వాత సోరియాసిస్ వ్యాధికి గురయ్యాడు. అయితే అందరూ ఆరోగ్యంగా ఉండి.. తాను మాత్రం అనారోగ్యానికి గురికావడంతో దానికి కారణం భార్యే అని భావించాడు. భార్య తనకు ఏదో హాని తలపెట్టిందని, అందువల్లే అనారోగ్యానికి గురవుతున్నానంటూ పలుమార్లు చుట్టుపక్కల వారి వద్ద వాపోయాడని గ్రామస్తులు చెప్పారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి నిద్రిస్తున్న భార్యపై కర్రతో, సుత్తితో విచక్షణరహితంగా దాడి చేసి హతమార్చాడు. తీవ్రగాయాలు, రక్తస్రావంతో భార్య మహాలక్ష్మి అక్కడికక్కడే చనిపోయింది. భార్య మతితో తీవ్ర మనస్తాపానికి గురైన బాబూరావు పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేశారు. భార్యాభర్తల మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

చెట్లు కొట్టలేదు.. పరదాలు వేయలేదు

నేడు జాండ్రపేట హైస్కూల్‌లో అంతర్జాతీయ చేనేత దినోత్సవ సభ • హాజరవుతున్న సిఎం చంద్రబాబు: ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

అంతర్జాతీయ చేనేతల దినోత్సవాన్ని చీరాలలో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా పాలనలో ఎలాంటి ఆడంబరం లేకుండా సిఎం చంద్రబాబు నిత్యం ప్రజల్లో ఉంటున్నారని, తాము చెట్లు కొట్టడం లేదని, పరదాలు వేయలేదని, దుకాణాలు మూయడం లేదని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. అంతర్జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు చీరాల మండలం జాండ్రపేట హైస్కూల్లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని చేనేత జౌళి శాఖ మంత్రి సబిత, జిల్లా కలెక్టర్ మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మలతో కలిసి మంగళవారం సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత టెక్స్టైల్ పార్కుకు అంతర్జాతీయ చేనేత దినోత్సవంతో తొలి అడుగు పడింని అన్నారు. టెక్స్‌టైల్ పార్కు నిర్మాణమే కాకుండా అక్కడ ట్రైనింగ్ ప్రోగ్రాం కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజాక్షేత్రంలో నియోజకవర్గ ప్రజలకు చెప్పిన ప్రతి హామీ నెరవేర్చేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేనేతలకు అందాల్సిన పింఛను వైసీపీ కార్యకర్తలకు మాత్రమే అందిందని, నిజమైన చేనేత

బాపట్ల కలెక్టర్ వెంకట మురళితో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎంఎం కొండయ్య

లబ్ధిదారులకు నిరాశ మిగిలిందని అన్నారు. చీరాలలో ఫైర్ స్టేషన్ వద్ద నిర్మాణం జరగనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను ఎంపీ కృష్ణ ప్రసాద్‌తో సమన్వయం చేసుకొని రాబోయే ఐదు సంవత్సరాలలో కచ్చితంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో టిడిపి హయాంలో చేనేతలకు రాజయోగం ఉందని, నా చేనేతలు అని ఓట్ల వేయించి కొని వైసిపి అధికారంలోకి వచ్చాక చేనేతలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. టిడిపి అధికారంలోకి రావడంతో చేనేతలందరికీ పూర్వ వైభవం వచ్చిందని, వారు అందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. చేనేత దినోత్సవాన్ని కేవలం చేనేతల మధ్యలో జరపాలని, వారితో నేరుగా

సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే కొండయ్య

మాట్లాడే వారి సమస్యలు తెలుసుకోవాలని ఈ సభను చీరాలలో ఏర్పాటు చేయటంతో చేనేతలందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసిపి పాలనలో చేనేతలకు చేసింది ఏమీ లేదన్నారు. చేనేతలకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసి వారి సమస్యల పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు నేరుగా చీరాలలో చేనేత సభను నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. వారి వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుచ్చేశ్వరరావు, సజ్జా హేమలత, గొడుగుల గంగరాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి

ప్రజాశక్తి-కర్లపాలెం

మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు అన్నారు. మండలంలోని ఎంవి రాజుపాలెం గ్రామ శివారు లో మంగళవారం రమ్య బుక్ స్టాల్ అధినేత గంగిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటం గొప్ప కార్యక్రమమని అటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని సూచించారు. ముందుగా గంగిశెట్టి రమేష్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్‌రెడ్డికి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్‌రెడ్డి, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ మొక్కలు నాటారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప సర్పంచ్ పఠాన్, భూపతిరావు, నక్కల వెంకట స్వామి, బాజీ, బొట్టుల రాజు, వసంత్ రెడ్డి, శివ నాగిరెడ్డి, కట్టా సుజాత, మాడ శ్రీనివాసరావు, ఇనగంటి గాంధీ, అశోక్ చక్రవర్తి, జనసేన నాయకులు, సురేంద్ర, బీజేపీ నాయకులు కరీముల్లా, లలితబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి-చీరాల

పాఠశాల విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలని యుటిఎఫ్ నాయకులు అన్నారు. మంగళవారం విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ నాయకులు తహ శీల్దారు, ఎంఈవో, ఎంపీడీవో కార్యాలయాలలో వినతి పత్రాల ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరిపిన విద్యారంగ సంస్కరణల ఫలితంగా విద్యారంగం అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం సడలి పోతున్నదని, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యిపోతున్నాయని అన్నారు. పరిస్థితులు చేయిజారకముందే ప్రభుత్వం మేలుకొని పరిస్థితులను చక్కదిద్దాలని అన్నారు. జీవో నెంబర్ 117 రద్దుచేసి, జీవో ఎంఎస్ నెంబర్ 53, ప్రకారం టీచర్లను కేటాయించాలని అన్నారు. హైస్కూల్‌లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్ష విధానం అమలు చేయాలని అన్నారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని యుటిఎఫ్ నాయకులు ఆయా కార్యాలయాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా సహాధ్యక్షులు బిక్షాలు బాబు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి సురేష్, బాపట్ల జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ పి సీతారామరాజు, సీనియర్ నాయకులు సూరిబాబు, ఎయిడెడ్ కన్వీనర్ కుర్ర శ్రీను, చీరాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, నాగమల్లేశ్వరరావు, చీరాల పట్టణ అధ్యక్షులు వెలుగొండారెడ్డి, రాజేష్, ఎస్టీ జానీబాషా, లక్ష్మీనారాయణ, రవి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

కమ్యూనిటీ హాలును గ్రామ పెద్దలకు అప్పగించాలి

ప్రజాశక్తి-రేపల్లె

సింగుపాలెం దళితవాడలో కమ్యూనిటీ హాల్‌ను ఆ గ్రామ పెద్దలకు అప్పజెప్పాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ అన్నారు. రేపల్లె మండలం సింగుపాలెం పరిధిలో దళితవాడలో ఉన్న కమ్యూనిటీ హాల్‌కు నిబంధనలకు విరుద్ధంగా దళితవాడ మీద వివక్ష చూపిస్తూ పంచాయతీ అధికారులు తాళాలు వేయటాన్ని పలువురు నిరసించారు. కమ్యూనిటీ హాలును దళితవాడలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రేపల్లె మండల ఇఓపి ఆర్‌డి మల్లికార్జునరావుకు, రేపల్లె మండల తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఫోన్ ద్వారా రేపల్లె ఎంపీడీవో, తహశీల్దారు లకు సమస్యను తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ 2014లో సింగుపాలెం దళితవాడలో నిర్మించిన కమ్యూనిటీ హాలును అప్పటి నుంచి ఆ గ్రామపెద్దలు, వివిధ సామాజిక అవసరాల కోసం ఆ గ్రామంలో చర్చి నిర్వాహకులు విశ్రాంతికి ఉపయోగించుకుంటున్నారని అన్నారు.

అధికారికి అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు

అటువంటి కమ్యూనిటీ హాలుకు సింగుపాలెం గ్రామంలో అధికార పార్టీ రాజకీయ పెద్దలు తాళాలు వేయమన్నారంటూ గత జూలై మొదటి వారంలో అప్పటి పంచాయతీ కార్యదర్శి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్వహిస్తున్న స్థానిక పెద్దలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, తాళాలు వేసి రాజకీయ నాయకులతో చెప్పించండి అంటూ వాడుకలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను నిరుపయోగంగా మార్చారన్నారు. 2014 నుంచి సింగుపాలెం దళితవాడలో కమ్యూనిటీ హాల్‌ను ఆ గ్రామ ప్రజలు అని విధాలుగా ఉపయోగించుకోవటానికి వీలుగా మహిళలకు మరుగుదొడ్లు, మంచినీళ్ల కింద నాపరాళ్ల లాంటివి నేరుగా దళితవాడలో ప్రజలే సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి అభివృద్ధి చేసుకున్నారు. ఈ 10 సంవత్సరాల కాలంలో కమ్యూనిటీ హాల్ నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు లేవు. కావాలానే దళితవాడ మీద వివక్షతో అధికారులు కమ్యూనిటీ హాలుకు తాళాలు వేసినట్లు ఉందని విమర్శించారు. సింగుపాలెం దళితవాడలో దానికి విరుద్ధంగా అక్కడ పంచాయతీ అధికారులు వ్యవహరించటం అంటే బాధ్యతా రాహిత్యమని సంబంధిత మండల పరిషత్ అధికారులు, మండల మేజిస్ట్రేట్, తహశీల్దారు కలగ చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగుపాలెం గ్రామ సంఘపెద్దలు గోనె సోమయ్య, గాలి రామకోటి, సముద్రాల సీనియర్, గాలి ఏసోబు, కే కోటేశ్వరరావు, గాలి దానియేలు, గాలి రాహేలు, గోపిరాజ్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, సిపిఎం నాయకులు కె ఆశీర్వాదం, కె రమేష్, బి అగస్టీన్, కే మరియదాస్ పాల్గొన్నారు.

పంగులూరులో కేరళ వరద బాధితుల సహాయార్థం నిధులు సేకరిస్తున్న సిపిఎం కార్యకర్తలు

కేరళ వరద బాధితులకు నిధుల సేకరణ

ప్రజాశక్తి-పంగులూరు

కేరళ వరద బాధితుల సహాయార్థం మంగళవారం సాయంత్రం పంగులూరు గ్రామంలోని ప్రధాన వీధుల్లో సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. మొత్తం రూ.6 వేలు వచ్చాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తలపనేని రామారావు, మండలం నాయకులు గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ, కేరళలో కొండ చరియలు విరగటం, విపరీతమైన వరద రావడం వల్ల వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు, వేలాదిమంది గల్లంతయ్యారని, అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారని అన్నారు. ఈ విపత్తు నుంచి ప్రజలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నం చేస్తుందని, అందులో ప్రజల నుంచి కూడా సహకారం అందాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం విరాళాలు సేకరిస్తుందని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తలపనేని రామారావు, మండల నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, పూసపాటి సుబ్బరాజు, పాలపర్తి ప్రేమకుమార్, వేమూరి సునందబాబు, పాణికొండ సుధాకర్‌రావు, సరికొండ కృష్ణంరాజు, పాలపర్తి ఏలియా తదితరులు పాల్గొన్నారు.

విదేశాల నుంచి వచ్చిన గిఫ్టులను చూపుతున్న ఉపాధ్యాయులు

తైవాన్ నుంచి బహుమతులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తైవాన్ దేశం మున్సిపల్ పూహి జూనియర్ హై స్కూల్ నుంచి మంగళవారం గిఫ్ట్‌లు చేరాయి. గత మే నెలలో ఆంగ్ల ఉపాధ్యాయులు వచ్చారు. హరికృష్ణ, అక్కడి జూనియర్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు టిఫినీ లీవెన్ ఫన్‌లు స్కైప్ ద్వారా జరిపిన సంభాషణలతో విద్యార్థులు ఇరువురు వారి వారి దేశాల జీవనశైలిని గురించి ఒక ప్రాజెక్టును నిర్వహించారు. దీనిని కొన సాగింపుగా అక్కడి పాఠశాల ఉపాధ్యాయురాలితో పాటు విద్యార్థులు ఐలవరం విద్యార్థులకు గిఫ్టును పంపించారు. ఈ గిఫ్ట్‌లో పెన్నులు, చాక్లెట్లు, బిస్కెట్లతో పాటు సర్టిఫికెట్లు కూడా ఉన్నాయి. వీటిని పాఠశాల హెచ్‌ఎం మాచర్ల మోహనరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎంపీడీవో ఊహారాణికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీపీ, జడ్పిటిసి

ఎంపీడీఓకు ఎంపీపీ, జడ్పిటిసి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన టీ ఊహారాణిని మంగళవారం ఎంపీపీ డి వెంకట లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయ భాస్కరి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అభివృద్ధికి పాలకవర్గం కార్యాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ముందుకు తీసుకువెళదామని ఎంపీపీ కోరారు. ఇప్పటికే ఇదే మండలంలో ఈఓపిఆర్‌డిగా పనిచేస్తున్న అనుభవం ఉండటంతో ఊహారాణి అందరి సమన్వయం, సహకారంతో ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలతో మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించాల్సి ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కౌతరపు పద్మావతి, నాయకులు దావూరి మల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజీ ఉన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఏవి పుల్లారావు

కనీస పెన్షన్ ఇవ్వాలి

ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పెన్షన్ లేని వారికి కనీస పెన్షన్ ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఏవి పుల్లారావు డిమాండ్ చేశారు. పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ - రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకి సంఘ అధ్యక్షులు జి శేషయ్య గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హయ్యర్ పెన్షన్ కోసం ఆప్షన్ అందరికీ అమలు చేసి పెన్షన్ చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన పిఆర్సి, డిఏ, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు రైల్వే ప్రయాణాల్లో రాయితీలు పునరుద్ధరించాలన్నారు. ఈపిఎస్ పెన్షనర్లకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు. 2023 జులై 1 నుంచి 12వ పిఆర్సి కోసం కమిషన్ నియమించి వెంటనే ప్రకటించాలన్నారు. మెడికల్ రియంబర్స్‌మెంట్ పరిమితిని రూ.2 లక్షల నుండి 5 లక్షల వరకు పెంచాలన్నారు. ధర్నాలో పి.పేరయ్య, ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాంబాబు, ఉపాధ్యక్షులు ఎస్.రాబిన్ రవికుమార్, కార్యదర్శులు డి శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు ఎం వెంకటేశ్వరరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యప్ప రెడ్డి, పెన్షనర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కారుసాల సుబ్బరావమ్మ

సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి-బాపట్ల

అంగన్వాడీలకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ విస్తతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుబ్బరావమ్మ మాట్లాడారు. రాష్ట్రంలో అంగన్వాడీలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దష్టి సారించాలన్నారు. ఈ ఏడాది జనవరిలో జరిగిన రాష్ట్రవ్యాప్తంగా 42 రోజుల అంగన్వాడీ సమ్మె సందర్భంగా మంత్రులతో కమిటీతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీలమేరకు జీవోలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పదోన్నతులు వెంటనే అమలు చేయాలన్నారు. అనేక ప్రాజెక్టులలో రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని, వీటిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ కాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఐసిడిఎస్‌కు రూ.300 కోట్ల పైగా నిధులు తగ్గించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేటర్లకు అనుకూలంగా ఉందన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె రేఖాఎలిజిబెత్ మాట్లాడుతూ అంగన్‌వాడీ యూనియన్ పోరాడి సాధించుకున్న అర్హత గల ఆయాలకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, సంఘం జిల్లా కోశాధికారి జి శారద, సంఘం నాయకులు ప్రమీల, సీత ,మేరీ, బ్యూలా, మణి, శైల శ్రీ, చైతన్య, హేమ పాల్గొన్నారు.

టెలిఫోన్ రంగ ఉత్పత్తుల పెంపుపై 'మాగుంట' ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ టెలిఫోన్ రంగంలో ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహ పథకంలో టెలిఫోన్ రంగ ఉత్పత్తులపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర సమాచార - గ్రామీణాభివద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ సమాధానమిస్తూ దేశంలో టెలిఫోన్ రంగంలో ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకంలో టెలిఫోన్, నెట్ వర్క్ ఉత్పాదక సామర్ధ్యత పెంపు కోసం 28 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు రాయితీలు పొందాయన్నారు. అందులో డిల్లీలో 14, కర్ణాటకలో 4, హర్యానాలో 2, మహారాష్ట్రలో 2, గోవాలో 1, గుజరాత్ లో 1, హిమాచల్ ప్రదేశ్ లో 1, కేరళలో 1, తెలంగాణలో 1, పశ్చిమ బెంగాల్ లో 1 రిజిస్టర్డ్ ఆఫీసులు ఉన్నాయన్నారు. దేశం మొత్తంలో 42 దరఖాస్తులు ఆమోదించబడగా ఆంధ్రప్రదేశ్ సంబంధించి ఏమీ లేవని తెలిపారు. ఈ పథకంలో రూ.11,244 కోట్లు నిధులు కేటాయించబడగా, రూ. 332 కోట్లు నిధులు విడుదల చేశామన్నారు. 31-05-2024 నాటికి రూ.304 కోట్లు పెట్టుబడితో రూ.3,469 కోట్లు అమ్మకాలు జరిగాయని తెలిపారు. ఈ పథక లబ్దిదారులకు పోటీతత్వం, ఎగుమతి సామర్థ్యం పెంపుదలకు డిజైన్ తయారీలో ఒక శాతం అధిక ప్రోత్సాహంతో పాటు అదనపు ఉత్పత్తులకు అనుమతి కూడా కల్పించినట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.

చేనేతలకు 'భరోసా' దక్కేనా.?

(మొదటిపేజీ తరువాయి)

'నేతన్న నేస్తం' పేరుతో మగ్గం ఉన్న చేనేత కార్మిక కుటుంబానికి ఏడాదికి రూ.24 వేలు ఇచ్చి చేతులు దులిపేసుకుంది. గతంలో ఇచ్చినట్లుగా సహకార సంఘాల ద్వారా ఎలాంటి రాయితీలు లేకుండా పోయాయి. గతంలో ప్రభుత్వం మిల్లుల వద్ద నూలు కొనుగోలు చేసి.. సహకార సంఘాలకు 10 శాతం రాయితీపై ఇచ్చేవారు. ఇదీ నిలిచిపోయింది. దీంతో పాటు చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పావలా వడ్డీ పథకం, త్రిఫ్ట్ ఫండ్, వస్త్ర రాయితీ లాంటి పథకాలు ఉండేవి. ప్రస్తుతం ఇవేవీ లేకపోవడంతో సహకార సంఘాలు నిర్వీర్యం అయ్యాయి. చేనేత రంగం కోసం నెలకొల్పబడిన ఆప్కో ఊసే లేదు. గతంలో ఆప్కో ద్వారా రాష్ట ప్రభుత్వం రాయితీపై చేనేత బట్ట కొనుగోళ్లు జరిపేది. కానీ అలాంటి కొనుగోళ్లు గానీ, రాయితీలు గానీ లేకుండా పోయాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక ఆర్థిక చేయూత అవసరం ఉంది. చేనేతలు, దాని అనుబంధ వృత్తుల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. చేనేత వస్త్ర ఉత్పత్తులపై విధిస్తున్న జిఎస్టీ తొలగించాలి. చేనేత రంగాన్ని ఉపాధి కల్పనా రంగంగా ప్రభుత్వం గుర్తించి.. ఉపాధి హామీ చట్టం అమలు చేసి జీవనభద్రత కల్పించాలి.

కామన్ ఫెసిలిటీ సెంటర్లను అందుబాటులోకి తేవాలి

బాపట్ల, ప్రకాశం జిల్లాలో చేనేత వృత్తిపై జీవిస్తున్న వారి కోసం 16 కామన్ ఫెసిలిటీ సెంటర్లు మంజూరయ్యాయి. ఒక్కొక్క సెంటర్‌ను రూ.35 లక్షల అంచనాలతో నిర్మించారు. జిల్లాలో 500 నుంచి 700 మంది వరకు చేనేతలు ఉన్న ప్రాంతాన్ని క్లస్టర్‌గా చేశారు. ఇక్కడ మగ్గాలు ఏర్పాటు చేసి.. సులువుగా పని చేసుకునేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచారు. వారికి వృత్తి నైపుణ్యాన్ని అందజేసేందుకు వీటిని నిర్మించారు. నిర్మాణాలు పూర్తి అయినప్పటికీ ఇవేవీ నేటికీ చేనేతలకు అంటుబాటులోకి రాలేదు. ఇవి అందుబాటులోకి వస్తే చేనేత యువత తమ నైపుణ్యాన్ని పెంచుకునే వీలుంది. ఈ కేంద్రాలకు అనుబంధంగా చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసే చర్యలు చేపట్టాల్సి ఉంది. నేత కార్మికుల బతుకులను మెరుగుపరిచేందుకు వారి స్థితిగతులు, జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయాల్సి ఉంది.

చీరాలలో చేనేతపార్కు నిర్మాణం చేపట్టాలి

ఎన్నికల సందర్భంగా చీరాలలో జరిగిన సభలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు చీరాలలో చేనేతల కోసం టెక్స్‌టైల్ పార్కు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కానీ చీరాల ప్రాంతంలో అత్యధికులు చేనేత మగ్గాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో చీరాల ప్రాంత నేతన్నల మేలు కోసం ఇక్కడ వారి అవసరాల మేరకు చేనేతపార్కు ఏర్పాటు చేయాల్సి ఉంది. 2005లో కేంద్రప్రభుత్వం చీరాలలో రూ.7.69 కోట్ల అంచనాలతో టెక్స్‌టైల్ పార్కును మంజూరు చేయడం జరిగింది. ఇందుకోసం వేటపాలెం మండలం నాయునిపల్లి వద్ద 50 ఎకరాల భూసేకరణ జరిగింది. చీరాల ప్రాంతంలో చేనేతలు అత్యధికంగా ఉన్న నేపథ్యంలో టెక్స్‌టైల్ పార్కు వల్ల నేతన్నలకు ఉపయోగం ఉండదని స్థానిక చేనేత నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో దీన్ని చేనేత పార్కుగా మార్పు చేశారు. చేనేత పార్కు కోసం కేంద్రప్రభుత్వం మొదటగా రూ.1.73 కోట్ల నిధులను విడుదల చేయగా అప్పటి జిల్లా చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు సదరు నగదును దుర్వినియోగం చేశారు. దీంతో చేనేతపార్కు పనులు నిలిచిపోయాయి. అప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లో చీరాలలో చేనేతపార్కు నిర్మాణం అనేది ఒక హామీగా మారింది తప్ప ఆచరణకు నోచుకోలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు చీరాల హామీల్లో పార్కు నిర్మాణం కూడా ఉన్న నేపథ్యంలో ఈ ప్రభుత్వ హయాంలో అయినా చేనేతపార్కు నిర్మాణం జరగాల్సి ఉంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ చేనేత దినోత్సవాన్ని చీరాలలోనే జరపాలని తనకు తానుగా నిర్ణయించారు. ఇక్కడి చేనేతలతో రచ్చబండ తరహాలో ముఖాముఖి కార్యక్రమం చేపట్టి.. వారి సమస్యలను ఆకళింపు చేసుకునే ప్రయత్నం చేపట్టారు. ఈ నేపథ్యంలో చేనేత రంగ సమస్యల పరిష్కారానికి సిఎం తగిన చర్యలు తీసుకుంటారని భావిస్తున్నారు. తాను ఇచ్చిన హామీ చేనేత పార్కు ఏర్పాటుతో పాటు నేతన్నలకు ఉపకరించేలా క్లష్టర్లను అభివృద్ధి చేయడం, చేనేత సహకార సంఘాల అభివృద్ధికి చేయూతనివ్వడం, నిల్వ ఉన్న చేనేత వస్త్రాల కొనుగోలు తదితర సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నేతన్నలు భావిస్తున్నారు.

3 గంటలకు చీరాల రానున్న సిఎం

జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో భాగంగా చీరాల మండలం జాండ్రపేట ఉన్నత పాఠశాల ఆవరణలో చేనేతలతో రాష్ట ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయ సమావేశం జరుగనుంది. చేనేతలతో ముఖాముఖి కార్యక్రమం ద్వారా చర్చించాలన్న భావనతో చంద్రబాబు అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈ మేరకు రాష్ట బీసీ సంక్షేమ,చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత మంగళవారం చీరాలకు చేరుకున్నారు. చీరాల మండలం జాండ్రపేట, వేటపాలెం మండలం చేనేత పురి ప్రాంతాలను పరిశీలించారు. చీరాల మండలం జాండ్రపేట గ్రామం బట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాటుకు వేదిక ఖరారు కావడంతో ఆ పాఠశాల ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. నాయునిపాలెం వద్ద చేనేత పార్కు కోసం కేటాయించిన 23 ఎకరాల స్థలం, క్లస్టర్ ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె సునీత, రాష్ట కమిషనర్ జి రేఖారాణి, చీరాల, బాపట్ల శాసనసభ్యులు ఎం మాల కొండయ్య, వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు,పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డిజిపికి మొక్క అందజేస్తున్న ఎస్‌పి దామోదర్

డిజిపిని కలిసిన ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావును ప్రకాశం జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపిని కలిసి.. జిల్లా ఎస్‌పి మొక్క అందజేశారు. ప్రకాశం జిల్లాలో శాంతి భద్రతలు, మాదక ద్రవ్యాల నివారణ వంటి అంశాలపై డిజిపి జిల్లా ఎస్‌పి దామోదర్‌తో చర్చించారు.

రాగి తీగ సహా నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన దశ్యం

నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-అద్దంకి

నియోజకవర్గంలో ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి వైరు దొంగిలించిన కేసులో మంగళవారం సిఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ పట్టణ శివారు శ్రీరామ్ కాలనీకి చెందిన ఇద్దరు యువకులు సుబాబుల్ కొట్టడం, చేపల వేటతో జీవనం సాగించేవారన్నారు. ఈ క్రమంలో పొలాల్లో ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి దానిలోని రాగి తీగను అపహరించేవారు. ఇలాంటి కేసులు నమోదు కాగా పోలీసులు వీటిపై దృష్టి పెట్టి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. వారు దొంగిలించిన ట్రాన్స్‌ఫార్మర్లు పగలగొట్టిన వివరాలను వెల్లడించారని ఆయన తెలిపారు. ఈ కేసులో శ్రీరామ్‌నగర్ ఎస్సీ కాలనీకి చెందిన చెంచురామయ్య, మాగుటూరి రామయ్యలను కోర్టులో ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి దాదాపుగా ఆరు లక్షల రూపాయలు విలువ కలిగే రాగి వైరును స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జె నాగరాజు, జి అంకమ్మరావు, పి సాయి కృష్ణారెడ్డి, ఎం గోపి, వి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ ఎదుట మహిళల నిరసన

రాగి తీగ చోరీ కేసులో పోలీసులు అరెస్టు చేసిన యువకులను వెంటనే విడుదల చేయాలని పట్టణంలోని శ్రీరామ్ నగర్ ఎస్‌టి కాలనీవాసులు స్థానిక పోలీసు స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ పిల్లలు ఈ చోరీలకు పాల్పడలేదని, కావాలని పోలీసులు ఈ కేసులో ఇరికించారని అన్నారు. రాగి తీగ చోరీకి సంబంధించిన కేసును విలేకరుల సమావేశంలో వివరించే క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నిరసనకారులు స్టేషన్లోకి చొచ్చుకుపోకుండా పోలీసులు గేట్ల తాళాలు వేశారు. అధికార బలంతో అమాయకులపై కేసులు బనాయించడం దారుణమైన చర్యని వారు నిరసించారు.

పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లు

టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్

ప్రజాశక్తి-రేపల్లె

పేద, బడుగు, బలహీనవర్గాల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు, టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భగా శివప్రసాద్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న అన్న క్యాంటీన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అల్పాహారం, భోజనాన్ని అతి తక్కువ ధరలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ మేరకు నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ భవనాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.

సీఎం బహిరంగ సభకు భారీ బందోబస్తు

ప్రజాశక్తి-వేటపాలెం

జాతీయ చేనేత దినోత్సవానికి హాజరవుతున్న సీఎం చంద్రబాబు బహిరంగ సభకు భారీ బందోబస్తు కల్పిస్తున్నట్లు చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద పోలీసులకు విధులు కేటాయించారు. అందులో భాగంగా అడిషనల్ ఎస్పీతోపాటు మొత్తం 588 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. 8 మంది డిఎస్పీలు, 15 మంది సీఐలు, 49 మంది ఎస్ఐలు, 78 మంది ఏఎస్ఐలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం: ఎంపీడీవో

ప్రజాశక్తి-వేమూరు

అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం వేమూరు మండల పరిషత్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడుతూ తల్లిపాలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉన్నందున తప్పనిసరిగా బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలను అందించాలన్నారు. సిడిపిఓ జి విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేసే అధిక పోషక విలువలు కలిగిన ఆహార అర్థాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా సెక్టార్ పరిధిలోని సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

యద్దనపూడి: మండలంలోని అనంతవరం గ్రామంలో మంగళవారం అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్స వాలలో భాగంగా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ సుజాత మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు అమృతం కన్నా మిన్న అని చెప్పారు. ఎక్కడ ఉన్నా ఎప్పుడైనా బిడ్డకు తల్లి పాలు ఇస్తాము అని తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఎస్‌కె స్వాతి, అంగన్‌వాడీ సిబ్బంది భూలక్ష్మి, తులసి తల్లులు పాల్గొన్నారు.

యద్దనపూడి మండలం అనంతవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

పర్చూరు: తల్లిపాలు బిడ్డలకు అత్యంత శ్రేయస్కరమని, 6 నెలల వరకు పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం మంచిదని పర్చూరు సీడీపీఓ సుభద్ర అన్నారు. తల్లిపాలల్లో పిల్లలకు కావాల్సిన విటమిన్లు, ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు ఉంటాయని ఆమె వివరించారు. మంగళవారం పర్చూరులోని 13వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. పర్చూరు సెక్టారు పరిధిలో ఉన్న చిన్నారుల వివరాల గురించి ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అశ్రద్ధ చేయకుండా సెక్టార్ పరిధిలో ఉన్న బాలింతలు, గర్భిణుల వివరాలు సేకరించి రికార్డులో నిక్షిప్తం చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి దీపాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె పద్మ తెలిపారు. మండల పరిధిలోని బొబ్బేపల్లి ఎస్‌సి పడమర కాలనీ అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపడం ఎంతో శ్రేయస్కరమని దానివల్ల కలిగే లాభాలను గర్భిణులు, బాలింతలకు పద్మ తెలియజేశారు. గర్భిణులు క్రమం తప్పకుండా ప్రతి వారం ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించే వైద్యశిబిరాలకు హాజరు కావాలని సూచించారు. పుట్టబోయే బిడ్డ క్షేమాన్ని తప్పనిసరిగా ప్రతి నెల స్కానింగ్ ద్వారా చూడాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయురాలు రమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్త డి జీవకళ, వి స్వప్న పాల్గొన్నారు.

గుండె స్పందన ప్రక్రియపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-బాపట్ల

ఎవరికైనా శ్వాస తీసుకోవడం కష్టమైన సమయాల్లో గుండె స్పందన తగ్గినప్పుడు అత్యవసర ప్రాణాలను రక్షించే ప్రక్రియ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెడ్ సొసైటీ చైర్మన్ బిఎస్ నారాయణ భట్టు అన్నారు. మంగళవారం బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కార్డియో పల్మోనరీ (సిపిఆర్) పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భట్టు మాట్లాడుతూ మనిషి విద్యుత్‌షాక్, గుండెపోటు, నీట మునిగిన సమయాల్లో వైద్య అత్యవసర పరిస్థితుల్లో శ్వాస, ఛాతీ కుదుపులను మిళితం చేసే సిపిఆర్ ప్రక్రియ ద్వారా ప్రాణాపాయం నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. ఈ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో పల్నాడు, నరసరావుపేటకు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ పి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఐ హరిత, జాతీయ సేవా విభాగం ప్రతినిధులు కె కృష్ణకుమారి, జి కళ్యాణి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దారు

ప్రజాశక్తి-రేపల్లె

కృష్ణానది పెనుమూడి పల్లెపాలెం గ్రామ నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రేపల్లె మండలం పెనుమూడి పల్లిపాలెం గ్రామ ప్రజలకు వరద ఉధృతి అధికంగా వచ్చినప్పుడు మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెనుమూడి గ్రామంలోని ఎంపీపీ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. పెనుమూడి, పల్లెపాలెం మత్స్యకారుల కాలనీలో నివసిస్తున్న ప్రజలు సురక్షితగా ఉండే విధంగా సమీపంలోని ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ నుంచి ప్రకాశం బ్యారేజ్ కృష్ణానదికి ఐదు లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల అయినందున వరద ప్రభావం ఎక్కువగా ఉండవచ్చునని, అందుకు ముందు జాగ్రత్తగా కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొని ప్రజలకు సేవ చేసేందుకు రెవెన్యూ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ముంపునకు గురవడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో నివాసం ఉండే ప్రజలు ప్రభుత్వం సూచించిన పునరావాసలలోకి వెళ్లాలని, బ్రిడ్జిలు, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తుంటే వాటిని దాటివెళ్లే ప్రయత్నం చేయవద్దని, ప్రత్యామ్నాయ మార్గాన్ని చూసుకోవాలని, ప్రజలు ప్రమాదాలకు గురికాకూడదనే ఉద్దేశంతో రెవెన్యూ శాఖ సూచించే సూచనలు తప్పనిసరిగా పాటించాలి అన్నారు.

'ఈ-పంట'పై శిక్షణ

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు సబ్ డివిజన్‌లోని నాలుగు మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి 'ఈ-పంట'పై శిక్షణా కార్యక్రమం మంగళవారం పర్చూరు మార్కెట్ యార్డు ఆవరణలో ఏడిఏ ఎన్ మోహనరావు అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో బాపట్ల జిల్లా మాస్టర్ ట్రైనర్ అయిన వి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ-పంటలో నమోదు చేయాలని చెప్పారు.

24 నుంచి అద్దంకిలో శతావధానం

ప్రజాశక్తి-అద్దంకి

సాహితీ మిత్రమండలి, పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్టు పక్షాన శ్రీమాన్ నారాయణం బాల సుబ్రహ్మణ్యం నాలుగో శతావధానం అద్దంకిలో ఈ నెల 24,25,26 తారీఖుల్లో చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ గార్ల సేవాసదన్‌లో జరుపనున్నట్లు సాహితీ మిత్ర మండలి గౌరవాధ్యక్షుడు పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. శతావధాన అనంతరం శ్రీమాన్ నారాయణం బాల సుబ్రహ్మణ్యంకు పుట్టంరాజు బుల్లెయ్య, రామ లక్ష్మమ్మ అవధాన పురస్కారం అందిస్తున్నామని ట్రస్టు అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా శతావధాన కరపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ఒక పండుగ వాతావరణం జరగడానికి అండగా నిలుస్తున్న డాక్టర్ సిహెచ్ ఫణీంద్రబాబుకు, కూకట్ల ఫౌండేషన్ వారికి, ఊటుకూరి రామకోటేశ్వర రావుకు, చిన్ని మురళీకృష్ణకు, పువ్వాడ రామ కోటేశ్వరరావుకు, పుట్టంరాజు ట్రస్టుకు కృతజ్ఞతలని మిత్రమండలి బాధ్యుడు చుండూరి మురళీసుధాకరరావు అన్నారు. ఈ సమావేశంలో మిత్రమండలి కార్యదర్శి కెవి పోలిరెడ్డి, సందిరెడ్డి శ్రీనివాసరావు, కోలలపూడి శ్రీనివాసరావు, లక్కరాజు విశ్వమోహన్, బాచిన పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వరినాట్లు పరిశీలించిన వ్యవసాయాధికారి

ప్రజాశక్తి-నగరం

మండలంలోని సజ్జవారిపాలెంలో వరి నాట్లను వ్యవసాయాధికారి వి రమేష్‌బాబు మంగళవారం పరిశీలించారు. నాట్లు వేసుకున్న తరువాత 15 నుంచి 20 రోజులకు కలుపు నివారణకు 2-4-డి సోడియం సాల్ట్ 95 శాతం ఎస్పి 500 గ్రాములు ఎకరానికి వేసుకోవాలని తెలిపారు. లేదా పెరజో సాల్ఫ్యురెన్ ఈథైల్ 10 శాతం డబల్ యు పి 40 గ్రాములు ఎకరానికి చల్లుకోవాలి. దీని ద్వారా కలుపు నివారించుకోవచ్చని అన్నారు. కౌలుదారులు వీఆర్వో దగ్గర కౌలు కార్డులను తీసుకోవాలని అన్నారు. దీనివలన ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్నీ వర్తిస్తాయని తెలిపారు. పురుగుమందు గ్లైసెల్ నిషేధించబడింది కాబట్టి రైతులు ఎవరూ దీనిని కొనవద్దని సూచించారు. డీలర్లు దీనిని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేటుకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సజ్జవారిపాలెం ఎం పూజ, రసజ్ఞ పాల్గొన్నారు.



వరి నాట్లను పరిశీలిస్తున్న ఏఓ రమేష్‌బాబు

మానసిక వికలాంగులను చైతన్య పరచండి

ప్రజాశక్తి-సంతనూతలపాడు: మానసిక వికలాంగులను చైతన్య పరచాలని క్లినికల్ సైకాలజిస్టు ఏడుకొండలు ఫిజికల్ సోషల్ వర్కర్ అనిల్ కుమార్ తమ ప్రసంగాల్లో వైద్య సిబ్బందిని కోరారు. జాతీయ మానసిక అవగాహన దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సిహెచ్‌ఓ ఆర్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. మానసిక వికలాంగుల ఎడల మూఢనమ్మకాలను విడనాడి మానసిక సృజనాత్మకపై అవగాహన పెంపొందించాలన్నారు. అన్ని విధాలా వారిలో చైతన్యం, మానసిక రోగం పట్ల విముక్తి కలిగించాలని అన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. జిల్లా మానసిక విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మానసిక వైద్య నిపుణులు జి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ఎల్ పద్మావతి, ఫార్మసీ ఆఫీసర్ వి వెంకటేశ్వరావు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తహశీల్దార్ బ్రహ్మయ్యకు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

చీమకుర్తి తహశీల్దార్‌గా బ్రహ్మయ్య

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి తహశీల్దార్‌గా ఆర్.బ్రహ్మయ్య బాధ్యతలు స్వీకరించారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. బ్రహ్మయ్య గతంలో ఉలవపాడు తహశీల్దార్‌గా పనిచేస్తూ ఎన్నికల విధులకై నెల్లూరు జిల్లా వెళ్ళారు. ఈ కార్యక్రమంలో డీటీ సాయి శ్రీనివాసరావు, రీసర్వే డీటీ సుబాని, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి, ఏఎస్ఓ రామచంద్రరావు, ఆర్ఐ శివరామిరెడ్డి, విఆర్ఒలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

టి5 కాలువను చిన్నకండ్లేరు వరకు పొడిగించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టీ5 కాలువను చిన్నకండ్లేరు వరకు పొడిగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే పశ్చిమ ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందుతుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు గత పాలకుల నిర్లక్ష్యం వలన నత్తనడకన నడుస్తుందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి, మార్కాపురంను జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాల నుంచి అపరిశుభ్రతంగా ఉన్న గంజివారిపల్లి కోటగట్ల రిజర్వాయర్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, కెవి కష్ణ గౌడ్, నక్కా తిరుపతయ్య, వై.వెంకట శివయ్య, రామయ్య, సాంబయ్య, ప్రసాదు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాలుట్లలో మలేరియా విజృంభణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



వైద్యశాలలో చికిత్స పొందుతున్న మండ్లి ఈశ్వర్, మండ్లి లింగయ్య

యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలుట్ల గిరిజన గూడెంలో మలేరియా జ్వరాలు ప్రబలుతున్నాయి. ఎక్కువ మంది గిరిజనులు విష జ్వరాలతో బాధ పడుతూ యర్రగొండపాలెంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్సలు పొందుతున్నారు. ఆ గిరిజన గూడేనికి చెందిన మండ్లి ఈశ్వర్, మండ్లి లింగయ్య అనే చిన్నారులు మలేరియా జ్వరం బారిన పడ్డారు. వారిని యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. చాలా మంది జ్వర పీడితులు ఇతర వైద్యశాలల్లో చికిత్సలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో ఒక్కసారిగా సాంక్రమిత వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. నీరు నిలిచి దోమలు పెరుగుతున్నాయని చెప్పారు. తాగునీరు కలుషితమై జ్వరాలు వస్తున్నాయని, అవి విషజ్వరాలుగా మారే వీలుందని చెప్పారు. దగ్గు, తలనొప్పి, అధిక జ్వరం వస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలో చికిత్సలు చేయించాలని సూచించారు. పాలుట్ల గిరిజన గూడెంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, బ్లీచింగ్ లాంటివి చల్లాలని, విష జ్వరాలు ప్రభలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అక్కడి గిరిజనులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలని కార్మికుల నిరసన

ప్రజాశక్తి-చీమకుర్తి

నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల పిఎఫ్ సమస్యను పరిష్కరించాలని, సమ్మె సందర్భంగా ప్రకటించిన పండుగ అలవెన్స్, పెండింగ్ హెల్త్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పిఎఫ్ సమస్య అలాగే ఉందని, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిపద్మ, పి ఏడుకొండలు, కోటేశ్వరరావు, నాగయ్య, నరసయ్య, గోవిందు, దాసు, ఎలీషా, చెన్నమ్మ, కోటేశ్వరి, రమణ, సరిత, సురేఖ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

ప్రజాశక్తి - గిద్దలూరు

తురిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక బడి బస్సు సౌకర్యం కల్పించాలని కళాశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ జి.సోని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తురిమెళ్ల గ్రామ సర్పంచ్ మాదా సుభద్ర, మాజీ సర్పంచ్ ఎన్.వీరమ్మ, జనసేన నాయకులు బెల్లంకొండ సాయి బాబా సమస్య తీవ్రతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సత్వర పరిష్కారం కోరారు. శాసనసభ్యులు వెంటనే స్పందించి డిపో మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.శివ కోటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలుగు లిపిని కాపాడుకుందాం

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

'తెలుగు లిపిని కాపాడుకుందాం' అనే కార్యక్రమం చేకూరపాడులోని శ్రీ వేణుగోపాల స్వామి ఓరియంటల్ హైస్కూలులో మంగళవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అనిత పూర్వ విద్యార్థులతో కలిసి పాఠశాల వ్యవస్థాపకుల్లో ముఖ్యుడైన శిరిగిరి పేరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరో తరగతి విద్యార్థులకు తెలుగు పదాలు డిక్టేషన్ రాయించి, తప్పులను సరిదిద్దారు. ఓరల్ పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరచిన శశికుమార్‌కు మొదటి బహుమతిగా రూ.2 వేలు, లాస్యప్రియ, హేమంత్‌లకు రెండవ బహుమతిగా రూ.వెయ్యి అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతినెలా ఒక్కో పాఠశాలను ఎన్నుకొని ఏర్పాటు చేయనున్నట్లు కార్యక్రమ రూపకర్త విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు మారేపల్లి సూర్యకుమారి తెలిపారు.

రేషన్ షాపులో తనిఖీ చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ అనిల్

అందరికీ రేషన్ అందించాలి

ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ అనిల్

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

రేషన్ సరుకులు కార్డుదారులు అందరికీ అందించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ అనిల్ కుమార్ రేషన్ డీలర్లకు, రేషన్ వాహనదారులకు సూచించారు. గిద్దలూరు, పరిసర గ్రామాల్లో రేషన్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వినియోదారులకు అందుబాటులో దుకాణాలను నిత్యం తెరిచి ఉంచాలని, తూకంలో తేడాలు లేకుండా సరుకులు ఇవ్వాలని సూచించారు. బియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని అన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్‌కు డీలర్ వెళ్లి తూకం వేసుకొని సరుకులు తెచ్చుకోవాలని కోరారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమర్ధవంతంగా 50 రోజుల పాలన

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

కూటమి ప్రభుత్వం 50 రోజుల పాలన సమర్ధవంతంగా సాగిందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 రోజుల్లో కూటమిపాలన ప్రజల ఆదరణ పొందిందన్నారు. ప్రజలను మెప్పించే విధంగా ప్రస్తుతం రాష్ట్రంలో పాలన సాగుతుందన్నారు. కక్షలకు పోకుండా పరిపాలన జరగాలంటూ ఇటీవల కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని దోచుకుందన్నారు.

రెండు నెలలకే కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడం సరికాదన్నారు. 36 మంది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మృతి చెందారని అంటున్నారని మరి వారి జాబితా ఎక్కడ అని కందుల నారాయణరెడ్డి ప్రశ్నించారు. ప్రజలు ప్రస్తుతం వైసీపీ చెప్పే అబద్ధాలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రెండు నెలలకే మళ్ళీ అధికారం కావాలని వైసిపి పాకులాడుతుందన్నారు. పరిపాలనలో లోపాలుంటే సూచనలు చేయాలన్నారు. ఇప్పట్లో వైసిపికి అధికారం వచ్చే అవకాశం లేదన్నారు. గతంలో మీరు చేసిన దుర్మార్గమైన పాలన లాంటి పాలన మా పాలనలో ఉండదన్నారు. వైసీపీ పాలనలో కబ్జాలకు గురై ఆస్తులు కోల్పోయిన వారు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి వారి ఆస్తులు వారికి వచ్చేలా చూస్తామన్నారు. అలానే మార్కాపురం అతి త్వరలో జిల్లాగా ఏర్పడుతుందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కూడా త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఏమి హామీ ఇచ్చిందో అవన్నీ తప్పక పూర్తవుతాయన్నారు. ఆగస్టు 15న బాధితుల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తామని కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురంలో దౌర్జన్యాలకు తావు లేకుండా చేస్తామన్నారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

సూరారెడ్డిపాలెం నుంచి కారుమంచి వెళ్లే రోడ్డులో మంగళవారం ఉదయం ట్రాక్టర్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. లభ్యమైన ఆధార్ కార్డులోని వివరాలను బట్టి మృతి చెందిన వ్యక్తి జార్ఖండ్‌కు చెందిన కాంచన్ గంధ్వర్వ (37)గా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించినట్లు టంగుటూరు యస్ఐ పున్నారావు తెలిపారు.

డిగ్రీ కళాశాల నిర్మాణానికి కృషి

నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్ద దోర్నాల పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి కృషి చేస్తానని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మంగళవారం దోర్నాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూరగాని సావిత్రి, సిబ్బందితో కలిసి క్యాంపు కార్యాలయంలో ఎరిక్షన్ బాబును కలిసి కళాశాల నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఇప్పటి వరకు జూనియర్ కళాశాలలోనే డిగ్రీ కళాశాలను నడుపుతున్నామని తెలిపారు. సరైన సౌకర్యాలు, గదులు లేకపోతే ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల నిర్మాణానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి స్థలం మంజూరు చేయడంతో పాటు కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చేనేతల చెంతకు వస్తున్న చంద్రన్నకు
స్వాగతం సుస్వాగతం
జాతీయ చేనేత దినోత్సవాన్ని
పురస్కరించు కొని
నేడు చీరాలలో చేనేతల చెంతకు విచ్చేయుచున్న
రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు
మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
మరియు కార్య క్రమానికి విచ్చేయుచున్న మంత్రులకు,
చీరాల శాసన సభ్యులు . శ్రీ ఎం. ఎం. కొండయ్య గారికి
ఇతర అతిరథ మహారధులకు
స్వాగతం సుస్వాగతం.
సిద్ధి బుచ్చేశ్వరరావు,
టిడిపి నాయకులు
గౌతమ్ హ్యాండ్లూమ్స్, జాండ్రపేట,
చీరాల నియోజకవర్గం ,బాపట్ల జిల్లా